బాధితులకు న్యాయం చేస్తామని హామీ

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ 98 వార్డ్ అడవివరం మాజీ సర్పంచ్ పాశర్ల ప్రసాద్ మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో పట్టణ, పురపాలక శాఖ మంత్రి నారాయణ ను మర్యాద పూర్వకంగా కలిశారు. సింహాచలం బిఆర్టీస్ బాధితుల సమస్య కోసం వివరించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మెహన్‌రెడ్డి ఇచ్చిన జి.ఓ వలన సింహాచలం బాధితులకు టి.డి.ఆర్లు ఇవ్వలేం అని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు కోరిన పిదప ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు కాబినెట్ లో ఈ సమస్య ప్రవేశ పెట్టి బాధితులు అందరికి న్యాయం చేస్తాం మంత్రి హామీ ఇచ్చారని ప్రసాద్ తెలియజేశారు.

రేషన్ సరుకుల పంపిణీలో జాగ్రత్త వహించాలి

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజిమాల దేవి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : రేషన్ సరుకుల పంపిణీ వ్యవస్థలో ఎలాంటి జాప్యం లేకుండా, లబ్ధిదారులకు సకాలంలో సరుకులు అందజేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజిమాల దేవి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఆమె నగరంలోని పలు రేషన్ డిపోలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, మధ్యాహ్న భోజనం పథకాల అమలును పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. పంపిణీ ప్రక్రియలో పొరపాట్లు తలెత్తితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పౌర సరఫరాల అధికారిణి కళ్యాణి, ఇతర అధికారులతో కలిసి ఆసిల్ మెట్ట సర్కిల్ -2లోని రేషన్ డిపోను పరిశీలించారు. కార్డుదారుల వివరాలు అడిగి తెలుసుకుని, సరుకుల పంపిణీలో పారదర్శకత పాటించాలని సూచించారు. అనంతరం కప్పరాడలోని అక్షయపాత్ర ఫౌండేషన్, యు.పి.హెచ్.సి కేంద్రాలను సందర్శించి, భోజన నాణ్యతపై ఆరా తీశారు. జీవీఎంసీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి, పిల్లలకు స్వయంగా రాగిజావ అందజేశారు. విద్యార్థులతో ముచ్చటించి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరించారు. అలాగే, 54వ వార్డు నలంద నగర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అందిస్తున్న పోషక ఆహారం, టేక్-హోమ్ రేషన్, రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. %మీరా% పాయింట్‌లో నాణ్యత ప్రమాణాల తనిఖీ నిర్వహించి, కఠిన నిబంధనలను పాటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం (మేఘాద్రి గడ్డ) సందర్శించి, విద్యార్థుల విద్యాభ్యాసం, 2023-24లో ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత స్థాయిని ప్రధానోపాధ్యాయురాలిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సివిల్ సప్లై, మహిళా, శిశు అభివృద్ధి, పాఠశాల విద్య, ఫుడ్ సేఫ్టీ, తూనికలు కొలమానాల శాఖల అధికారులు పాల్గొన్నారు.

యాజమాన్యం ఇచ్చిన షోకాజు నోటీస్ తక్షణం ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ : స్థానిక స్టీల్ యాజమాన్యం ఉక్కు కార్మిక నాయకులకు ఇచ్చిన షోకాజ్ నోటీసు తక్షణం ఉపసంహరించుకోవాలి మరియు కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు తక్షణం ఆపాలి అని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నేడు స్టీల్ ప్లాంట్లో వివిధ విభాగాలలో విభాగాధిపతుల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి విభాగాధిపతులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కన్వీనర్ కె ఎస్ ఎన్ రావు, కోకన్వీనర్ రమణమూర్తి, జె అయోధ్యరామ్, వి శ్రీనివాసరాజు, వై టి దాస్, యు రామస్వామి మాట్లాడుతూ యాజమాన్యం సుమారు ఆరు నెలలుగా సకాలంలో జీతాలు చెల్లించకుండా స్టీల్ కార్మికులను అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని వారు తెలియజేసారు. సుమారు 6000 మంది కార్మికులకు హెచ్ ఆర్ ఏ నిలుపుదల చేయడం నిరంకుశ వైఖరిని ప్రదర్శించడం అత్యంత దుర్మార్గమని వారు వివరించారు. ఒకవక్క ప్రభుత్వం పూర్తిస్థాయి ఉత్పత్తి చేయాలని చెబుతూనే 1130 మందికి విఆర్ఎస్ పేరుతో ఇంటికి పంపుతోందని వారు అన్నారు. ఇదే సమయంలో సుమారు 6000 మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల నుంచి తొలగించే విధంగా చర్యలు చేపట్టారని వారు అన్నారు. ఇవి అడిగిన కార్మిక నేతలకు నిరంకుశంగా షోకాజ్ నోటీసులను ఇచ్చి కట్టడి చేయాలని భ్రమించడం అవివేకమని వారు ఎద్దేవా చేశారు. ఇప్పటికే కాంట్రాక్ట్ కార్మికుల భవిష్యత్తులో అంధకారం చేసిన యాజమాన్య వైఖరికి నిరసనగా సమ్మె నోటీసు ఇచ్చారని వారు గుర్తు చేశారు. రీజనల్ లేబర్ కమిషనర్ సమక్షంలో నేడు జరుగుతున్న చర్చలు విఫలమైతే వారు చేసే పోరాటానికి పూర్తి మద్దతు అందిస్తామని అలాగే ఐక్య ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని యాజమాన్యాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ అఖిల పక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు జె రామకృష్ణ, సుబ్బయ్య, టీవికె రాజు, నీలకంఠం, పుల్లారావు, మరిదయ్య, వి.ప్రసాద్, విడివి పూర్ణచంద్రరావు, నాగబాబు, దాసరి రవి, మహాలక్ష్మి నాయుడు, రామ్ కుమార్ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

విశాఖ రేంజ్ పరిధిలో సీఐల బదిలీలు

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్ : విశాఖ నగర పరిధిలో ముగ్గురు సీఐలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ శంకబ్రతా బాగ్చి, ఉత్తర్వులు జారీచేశారు. రెండవ పట్టణ పరిధి స్టేషన్ లా అండ్ ఆర్డర్ విభాగానికి చెందిన సిఐ బి తిరుమలరావును భీమిలి స్టేషన్ లా అండ్ ఆర్డర్‌కు, సి ఎస్ బి1 కి విభాగానికి చెందిన పి పైడయ్య ను మూడవ పట్టణ స్టేషన్ లా అండ్ కు, భీమునిపట్నం స్టేషన్ లాండ్ ఆర్డర్ విభాగం సీఐ బి.సుధాకర్ ను విశాఖ రేంజ్‌కు సరెండర్ చేస్తూ బదిలీలు చేశారు.

వీఎంఆర్డీఏ ఖాళీ దుకాణాలకు 28న వేలం

విశాలాంధ్ర - విశాఖ : వీఎంఆర్డీఏ వాణిజ్య సముదాయాల్లో ఖాళీ దుకాణాలకు ఈ నెల 28న వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్లో వేలం నిర్వహించనున్నట్టు కార్యదర్శి మురళీ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. దుకాణాల వివరాలను వీఎంఆర్డీఏ వెబ్ సైట్ లో చూడాలని కోరారు. వివరాలకు వీఎంఆర్డీఏ కార్యక్రమం 8వ అంతస్తులో సంప్రదించాలని సూచించారు.

విద్యా రంగ అభివృద్ధిపై చర్చకు సిద్ధం

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్

విశాలాంధ్ర - విశాఖ : తొమ్మిది నెలల కూటమి పాలనలో విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి ప్రణవ్ గోపాల్ తెలిపారు. వైసిపి యువత పోరుకు సమాధానం చెప్పి తీరుతామని, ప్రతి జిల్లాలో కలెక్టరేట్ల వద్ద బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. వైసీపీ హయాంలో విద్యా రంగానికి చేసిన ద్రోహంపై మాట్లాడతామన్నారు.

అంగరంగ వైభవంగా సింహాద్రి నాధుని నిత్య కల్యాణం

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్ఠింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచ రాత్రాగమ శాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్ర పుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామి వారి అంతరాలయ దర్శనం కల్పించారు.

పద్మనాభం కేజీబీవీ సందర్శించిన ఏపీజీ చంద్రశేఖర్

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని కేజీబీవీని ఏపీసీ డా.జె. చంద్రశేఖర్ పద్మనాభంలోని కేజీబీవీని సందర్శించారు. ఆయన ఇంటర్ విద్యార్థులకు ఫిజిక్స్ క్లాస్ తీసుకెళ్లి, పరీక్ష రాయడానికి సులభమైన రీతిలో అంశాలను వివరించారు. అనంతరం ఆరోగ్య సిబ్బందితో సంభాషించి, కేజీబీవీలను సందర్శించి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహారాన్ని రుచి చూశారు. అనంతరం ఎస్ఎస్‌సి విద్యార్థులతో సంభాషించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ మరియు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారు టీడీఆర్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోండి

జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకరరావు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో రోడ్డు విస్తరణ చేపట్టు కార్యక్రమము నందు స్థలాన్ని కోల్పోయినవారు టిడిఆర్ పోర్టల్‌లో సిటిజన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని, యూసర్ వేలిడేషన్ కొరకు ఆధార్ కాపీ, యూసర్ రిజిస్ట్రేషన్ ఫారంతో పాటు మీ యొక్క ధరఖాస్తు సమర్పించవలసినదిగా కోరడ మైనదని జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు పత్రిక ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు. ఆ విధముగా యూజర్ వేలిడేషన్ పూర్తి అయిన పిదప, రోడ్డు విస్తరణలో స్థలము కోల్పోయినవారు వారి పూర్తి యాజమాన్య హక్కు వివరములు టిడిఆర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనదన్నారు. అలా నమోదు చేసుకొన్న తదుపరి, నిబంధనలు ప్రకారము సదరు ధరఖాస్తు పరిశీలించి టీడిఆర్ ఇచ్చు విషయమై తదుపరి చర్యలు తీసుకొనబడునన్నారు. ఈ విషయము నందు ఏ విధమైన సహకారము కావలసినయెడల సంబంధిత జోనల్ కార్యాల యాలలో వున్న అసిస్టెంట్ సిటీ ప్లానర్‌లను, జి.వి.యం.సి ప్రధాన కార్యాలయము నందు డిప్యూటీ సిటీ ప్లానర్‌లను సంప్రదించవలసినదిగా పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేశారు.

ఈఎస్ఐసీ వ్యవస్థాపక దినోత్సవ పక్షోత్సవాలు ఘనంగా ముగింపు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 74వ ఈఎస్ఐసీ వ్యవస్థాపక దినోత్సవ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని 10.03.2025న విశాఖపట్నం అక్కాయపాలెం సబ్ రీజినల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాపురం ఈఎస్ఐఎస్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ బి.రమణమూర్తి హాజరయ్యారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ (బెనిఫిట్స్ బ్రాంచ్) వి.శ్యామ్‌ప్రసాద్ ఈఎస్ఐసి మరియు ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ రెండింటి యొక్క వివిధ మౌలిక సదుపాయాల వివరాలపై ప్రసంగించారు. ఈ సమావేశంలో గాజువాకలోని యూనిక్ రెఫెరాటెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ కార్మికుడిగా పని చేస్తున్న శ్రీ దివంగత కె.సంజీవరావు కుటుంబ సభ్యులకు నెలకు రూ.18,780 పింఛను, సైనాప్టిక్స్ ల్యాబ్స్ అచ్యుతాపురంలో టెక్నీషియన్‌గా పని చేస్తున్న వై.శివకాంత్ రెడ్డికి రూ.11,346/- పర్మనెంట్ డిజేబిలిటీ నెలవారీ పింఛను ప్రయోజనాన్ని పంపిణీ చేశారు. ఈ సమావేశానికి డిప్యూటీ డైరెక్టర్ (ఇన్చార్జి) ఎస్కె.సాహూ అధ్యక్షత వహించారు. ప్రదీప్ బెహెరా (అసిస్టెంట్ డైరెక్టర్), ఈఎస్ ఐసీ స్టాఫ్ యూనియన్ కార్యదర్శి శ్రీ త్రిదేవ్, మెసర్స్ బ్రాండిక్స్ కంపెనీ, అనకాపల్లి మెసర్స్ వరుణ్ మోటార్స్, విశాఖపట్నం తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

92వ వార్డు నందమూరి నగర్‌లో దేశం గుర్తింపు కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ, 92వ వార్డు నందమూరి నగర్‌లో అధ్యక్షులు అండి బోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ గుర్తింపు కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నందవరపు సోములు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ సంక్షేమం అభివృద్ధిపై దూరదృష్టి ఉన్న చంద్రబాబు నాయుడు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అలాగే నేడు కూడా రాష్ట్ర అభివృద్ధికి ఆయన విశేష కృషి చేస్తున్నారని, చంద్రబాబు, గణబాబు నాయకత్వంలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనంత కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉందని ఈ సందర్భంగా అన్నారు. వార్డు ప్రధాన కార్యదర్శి కంపర ఆనంద్ ప్రసంగిస్తూ గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందజేయడంలో విఫలమయ్యిందని కేవలం సీఎం బొమ్మలతో కూడిన పుస్తకాలకు రేషన్ కార్డులకు అన్ని పత్రికల్లో పబ్లిసిటీ చేసుకోవడానికి రాష్ట్ర ప్రజల సొమ్మును వృధా చేశారని చివరకు రాళ్లపై కూడా బొమ్మలు చెక్కించుకునే స్థితికి దిగజారిపోయిందని, రాష్ట్రానికి అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దిగజార్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళ లీడర్లు, యువత కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం తెలుగుదేశం పార్టీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.

నేడు పైడితలమ్మ 11వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ నేడు ఓల్డ్ ఐటిఐ జంక్షన్, సంకూరుపేట గ్రామం 54 వార్డ్ శ్రీ శ్రీ శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి 11వ వార్షికోత్సవం జరుగనుంది. గ్రామం లో మహిళలు మరియు గ్రామంలో ప్రజలు ఉదయం 6 గంటల నుండి అమ్మవారి తాలూకా రాతి విగ్రహమునకు పంచామృతాలతో మరియు అన్ని నదుల నుండి తెచ్చిన 108 కవసాలతో అనేక రకాల గంగాజలాలతో శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మ మూల విగ్రహం అయినా సంకూరుపేట గ్రామ ప్రజలు కొలిచే కొంగుబంగారం పిలిస్తే పలికే చల్లని తల్లి అయిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి అయినా మా అందరి గ్రామ దేవత గా కొలిచే శ్రీ శ్రీ శ్రీ పైడితల్లమ్మ తల్లి కంటి చూపులతో మా గ్రామంలో , చుట్టుపక్కల అన్ని గ్రామాలలో ఉన్న కుటుంబము సభ్యులందరికీ మంచి జరగాలని గ్రామ పెద్దలు, కమిటీ కోరుకుంటుంది. అమ్మవారి 11వ వార్షికోత్సవం సందర్భంగా గుడిలో అన్ని రకాల జలభిషేకాలు మరియు పంచామృత అభిషేకాలు 108 కౌశలతో గ్రామంలో ఉన్న మహిళలతో మేళ తాళాలతో అన్ని రకముల నదుల నుండి తెచ్చిన గంగాజలంలతో అభిషేకాలు మరియు కుంకుమ పూజలు 108 కవచనాలు పెట్టి అలంకరణ, మేళ తాళాలతో కన్నులకు ఇంపుగా ఉండే అన్ని రకాల కోలాటకం నాట్యాలతో శ్రీశ్రీ అమ్మవారి వార్షికోత్సవాన్ని జరుపుకొనుచున్నాము కనుక గ్రామంలో ప్రజలందరూ పాల్గొనాలని గ్రామ పెద్దలు కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

మండలంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ బంద్

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం సబ్ స్టేషన్ మరమ్మత్తులు నిమిత్తం బుదవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని మండల ఎలక్ట్రికల్ ఏఈ సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పొడుగుపాలెం, చందక, గొట్టిపల్లి వెంకటాపురం, కుసులువాడ, గిడిజాల, బాకూరుపాలెం, మిందివానిపాలెం, గుమ్మడివానిపాలెం తదితర ప్రాంతాలలో గృహ, వ్యవసాయ, పారిశ్రామిక వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

చెత్త నుండి సంపద దిశగా విశాఖను అభివృద్ధి పరచండి

- స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయండి
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా అభివృద్ధి చేయుటకు స్వచ్ఛతా ఉద్యమాన్ని చేపట్టారని, అ దిశగా ప్రతి మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర డే" కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నవని, మార్చి 15వ తేదీ శనివారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ ఇతివృతంగా జరగబోవు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని , చెత్త నుండి సంపద దిశగా విశాఖను అభివృద్ధి పరచాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ కార్పొరేటర్లు ,అధికారులతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో స్వచ్ఛ విశాఖ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ముందుగా జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్ వివరించిన వేస్ట్ మేనేజ్మెంట్, పారిశుధ్య పనుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల విభజన, సేకరణ, తరలింపు పనితీరును, నీటి సరఫరా విభాగం ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీర్ కె వి యస్ రవి యు జి డి సివరేజ్ నెట్వర్క్ కవరేజ్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వహణ తదితర అంశాలపై వివరించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ తిలకించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని, ఈ కార్యక్రమాలకై ప్రత్యేకంగా ప్రతి డిపార్ట్మెంట్ నుండి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను కూడా ఏర్పాటు చేయడమైనదన్నారు. విశాఖ నగరంలో వేస్ట్ మేనేజ్మెంట్, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని, భవిష్యత్తు కార్యాచరణ దిశగా సస్టైనబుల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రామాణికంగా 3%=% సెంటర్ లను పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. ఈ-వేస్ట్, పేపర్, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధిని పెంచుకోవచ్చన్నారు. సి అండ్ డి వేస్ట్ ప్లాంట్ ను వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. ఇంటింటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ, వాహనాల ద్వారా తరలింపు, వాటి బరువు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, అలాగే మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎం ఆర్ ఎఫ్) కేంద్రాలను ప్రారంభించాలని, నగరంలో పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా విశాఖ నగరం మరింత సుందరంగా అభివృద్ధి చెందడమే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి పెట్టుబడులు వచ్చి రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం పరిశుభ్రతతో నిర్వహించాలని లేకపోతే ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని, పారిశుధ్య నిర్వహణ పనులకు, అపరిశుభ్ర ప్రదేశాలను గుర్తించేందుకు ప్రత్యేకంగా డ్రోన్ సర్వేల ప్రక్రియకు ప్రణాళికలను చేపట్టాలని అదనపు కమిషనర్ సోమన్నారాయణకు చైర్మన్ సూచించారు. లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ దిశగా 3 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల కొరకు, మొబైల్ టాయిలెట్లు, బాతింగ్ క్యూబికల్స్, అదనంగా పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు కొరకు ప్రణాళికలను చేపట్టామన్నారు . నగరంలో ఉన్న ప్రజా మరుగుదొడ్లను మెరుగుపరచాలని, అదనపు మరుగుదొడ్ల కొరకు ప్రతిపాదనలను సమర్పించాలని ప్రధాన వైద్యాధికారికి చైర్మన్ ఆదేశించారు. నిత్యం జిందాల్ పవర్ ప్లాంట్ నుండి వస్తున్న ఎంత యాష్ ను ల్యాండ్ ఫిల్ చేస్తున్నారని ఆ సంస్థ ప్రతినిధి సతీష్ ను అడిగి తెలుసుకుని, సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్‌పై ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని ప్రధాన ఇంజనీర్ శివ ప్రసాదరాజుకు చైర్మన్ ఆదేశించారు. అనంతరం గాజువాక గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వలన ఆ ప్రాంత ప్రజల ఆరోగ్యాలకు ముప్పు కలుగుతున్నందున అక్కడ నుండి తరలించాలని కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు చైర్మన్ ను కోరగా, "డంప్ యార్డ్ ఫ్రీ స్టేట్" గా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళికలను చేపడుతున్నారని, డంప్ యార్డ్ ప్రాంతాలు అన్నిటిని కూడా గ్రీన్ స్పేస్‌లుగా పచ్చదనంతో మలిచేందుకు రానున్న రోజుల్లో ప్రక్రియ జరుగనున్నదని చైర్మన్ తెలిపారు. దేశంలోనే 4వ పరిశుభ్ర నగరంగా ఉన్న విశాఖ నగరాన్ని 2024 స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్లో ప్రథమ స్థానం సాధనకు ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, ముఖ్యంగా ప్రజలు సహకరించాలని, జివిఎంసి యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. అనంతరం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం టౌన్ కొత్త రోడ్డు వద్ద ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను, ల్యాబ్ ను పరిశీలించి శుద్ధి చేసిన నీటిని తనిఖీ చేసారు. అనంతరం కాపులుప్పాడ డంపింగ్ యార్డులో నున్న జిందాల్ పవర్ ప్లాంట్ ను పరిశీలించిన అనంతరం పవర్ పాయింట్ ద్వారా జిందాల్ ప్రతినిధులు వివరించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బయోమైనింగ్ యార్డులో సుమారు 8 ఎకరాల్లో 4000 పండ్ల మొక్కలతో ప్రారంభించిన స్థలంలో చైర్మన్ మొక్కలను నాటి ఈ ప్రదేశం కాలుష్య నివారణకు దిక్సూచిగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా ఈ బయోమైనింగ్ యార్డ్ గ్రీన్ స్పేస్ గా నిలిచిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జునరావు,టిడిపి ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ బిశెట్టి వసంత లక్ష్మి, బిజెపి ఫ్లోర్ లీడర్ గంకల కవిత, పలువురు కార్పొరేటర్లు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ,, పర్యవేక్షక ఇంజనీర్లు, డిడిహెచ్ ఎం.దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

నగరవాసులకు అందుబాటులో విభిన్న తరహా వస్త్రాల ప్రదర్శన

విశాలాంధ్ర - విశాఖపట్నం : నగర వాసులకు అందుబాటులో విభిన్న తరహా వస్త్రాల ప్రదర్శన బుధవారం వరకు అందుబాటులో ఉంటుందని ప్రముఖ విద్యావేత్త లక్ష్మీ అన్నారు. హోటల్ నోవెటాల్‌లో సూత్ర ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ నగర వాసులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఇండియన్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ నగరానికి వచ్చిందన్నారు. దేశం నలుమూలల నుండి వచ్చిన అనేక మంది డిజైనర్స్ ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నారన్నారు. సరికొత్త డిజైనర్ వేర్ వస్త్రాలను, అద్భుతమైన పనితనం కలిగిన ఆభరణాలు మరియు అనేక రకాల ఉపకరణాలు అన్ని ఒకే చోట లభించే లక్ష్యంతో సూత్రా వారు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసారన్నారు. సూత్రా ప్రఖ్యాత డిజైనర్లు, లగ్జరీ బ్రాండ్లు మరియు స్పెషల్ కలెక్షన్స్ అన్నింటిని ఒకేచోట ఏర్పాటు చేసినది. వధువుకు కావలసిన బ్రైడల్ వేర్, రెడీ టు వేర్ వస్త్రాలు ఆభరణాలు ఈ ప్రదర్శనలో చూడవచ్చునని తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE CUM M.A.C.T. AT VISAKHAPATNAM
I.A.1177/2021 in M.O.P. /2021
Between:
Lasangi Chinnappa & others ...Petitioners
And
Korra Krishna Rao & 2 others ...Respondents
NOTICE
To,
Respondent No.1:
Sri Korra Krishna Rao, S/o. Gurumurthy, Hindu, age d 30 years, R/at Mondikota Village, Pedabayalu Mandal, Visakhapatnam District. (Driver of the Bolero Goods Van bearing Reg.No. AP 31 TM 0608)
Whereas the above named petitioners has instituted the above M.O.P. against you and along with I.A. 1177/2021 to condone delay of 1013 days caused in filing an application under Section 151 of C.P.C., and the matter stands posted to 24-03-2025 for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on 24-03-2025 at 10:30 A.M., failing which the matter will be heard and determined in your absence, as per law.
(By Order of the Hon'ble Court)
S. PRASADA RAO & G.V.A. KISHORE
Advocates, Visakhapatnam